నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023
NALGONDA
పేజీలు : 12
PAGES









దామరచర్ల మండలం ఇర్కిగూడెంలో ఏర్పాటు చేసిన ముగ్గు మిల్లు

# సరిహద్దులో పారిశ్రామిక ప్రగతి

- చిన్న పరిశ్రమలకు కేరాఫ్‌గా దామరచర్ల
- ఆంధ్రాలో కరెంట్ కోతలు.. తెలంగాణలో 24గంటల విద్యుత్
- ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రా వ్యాపారుల ఆసక్తి
- స్థానికంగా పెరుగుతున్న ఉపాధి అవకాశాలు

2లో..

ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన దామరచర్లలో పారిశ్రామిక రంగం పరుగులు తీస్తున్నది. సహజ వనరులైన నీరు, సున్నపురాయి పుష్కలంగా ఉండడం, సరిపడా భూమి అనుకూలంగా దొరుకడం, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తుండడంతో ఇక్కడ కొత్త పరిశ్రమలు వెలుస్తున్నాయి. సిమెంట్ పరిశ్రమకు పేరుగాంచిన కృష్ణపట్టెలో పలు చిన్న, మధ్యతరహా పరిశ్రమలూ వెలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కరెంట్ కోతలు, రాజకీయ బెదిరింపుల నేపథ్యంలో వ్యాపారాలు నడుపలేకపోతున్న వాళ్లు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే పలువురు ముగ్గు మిల్లులు ఏర్పాటు చేశారు. తాజాగా కృష్ణాగోదావరి స్టీల్ ప్లాంట్‌ను రూ.300కోట్లతో పునర్నిర్మిస్తున్నారు. తద్వారా స్థానికులకూ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ఆంధ్రాలో కోతలే గాక, కరెంటు బిల్లులూ అధికమేనని అక్కడి వ్యాపారులు చెప్తున్నారు.

*– దామరచర్ల, అక్టోబర్ 14*



రామన్నపేట రోడ్ షోలో పాల్గొన్న జనం, మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



# రామన్నపేటలో గులాబీ రెపరెపలు

IVలో..

- ఎమ్మెల్యే చిరుమర్తి రోడ్‌షో తరలివచ్చిన జనం
- అభివృద్ధి కావాలో, అరాచక శక్తులు కావాలో ప్రజలు ఆలోచించాలి
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా

## ఆపత్కాలంలో అండగా సీఎం కేసీఆర్

- కుటుంబ పెద్దను కోల్పోయిన క్షణంలో ఆర్థిక భరోసా
- కారణంతో సంబంధం లేకుండా రూ.5లక్షల బీమా
- రూ.4వేల ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు
- తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలంతా అర్హులే
- మ్యానిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్
- రైతుబంధు తరహాలోనే అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో 10.07 కుటుంబాలకు ప్రయోజనం
- మానవీయ కోణంలో గొప్ప పథకమంటూ ప్రశంసలు





అప్పటివరకు కుటుంబ పెద్దగా.. ఇంటికి ఆదెరువుగా ఉండి ధైర్యమిచ్చిన వ్యక్తి చనిపోతే ఆ బాధ వర్ణనాతీతం. ఓ వైపు మనిషి దూరమైన దుఃఖం... మరోవైపు అప్పటివరకు బాధ్యతలు మోసిన వ్యక్తి లేక పోవడంతో చుట్టుముట్టే ఆర్థి సమస్యలు. వాటితో మానసికంగా కుటుంబం మరింత కుంగుబాటుకు గురవడం ఖాయం. పెద్ద దిక్కును కోల్పోయిన లోటు ఎవ్వరూ పూడ్చలేనిదైతే.. ఆర్థికంగా భరోసానిస్తే ఆ కుటుంబం ఎంతో కొంత నిలదొక్కుకునే అవకాశం మాత్రం ఉంటుంది. ఎంతో మంది నిరుపేదలు, సామాన్యులు వివిధ కారణాలతో కుటుంబ పెద్దను కోల్పోయి వీధిన పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణం నుంచి పుట్టిందే కేసీఆర్ బీమా పథకం. సమాజంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ మరో గొప్ప పథకాన్ని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రైతు బీమా తరహాలో రాష్ట్రంలో తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ ఈ బీమా పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఎల్ఐసీ ద్వారా ప్రభుత్వమే ప్రీమియం కట్టనున్నది. ఎవరైనా కుటుంబ పెద్దను కోల్పోతే బాధిత ఫ్యామిలీకి రూ.5లక్షల నగదు అందనున్నది. ఈ పథకం కింద ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉమ్మడి జిల్లాలో 10.07 కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నది.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ)

## పేదల గురించి ఆలోచించే నాయకుడు కేసీఆర్ సార్



సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చాలా బాగుంది. కేసీఆర్ సారు మాటిచ్చిండంటే కట్టుబడి ఉంటారు. ఆయన ఆలోచనంతా పేద ప్రజల బాగు గురించే ఉంటది. కొత్తగా తీసుకొస్తున్న కేసీఆర్ బీమా పథకం ప్రతి పేద కుటుంబానికి ధీమాగా ఉంటుంది. చేతి కష్టం చేసుకునే కూలీలు, నెల జీతాలకు ఎదురు చూసే పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా తోడ్పాటు నిస్తుంది. ప్రభుత్వమే ఉచితంగా ప్రీమియం చెల్లించి 5 లక్షల బీమా కల్పించడం పేద కుటుంబాలకు భరోసా ఇచ్చినట్లే. ప్రజలకు కావాల్సినవన్నీ అమలు చేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు అండగా ఉంటాం.

*– యండీ ఫయాజ్, కొండమల్లేపల్లి*

8లో..